# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 25 పేజీలు - 6 గురువారం 19 డిసెంబర్ 2024


## మార్చి నాటికి ట్రిపుల్ ఆర్ భూసేకరణ

**- అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** వచ్చే మార్చి నాటికి రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని, నాలుగేండ్లలో ఆర్ఆర్ఆర్ పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రోడ్లను విధ్వంసం చేశారని ఆయన మండి పడ్డారు. అసెంబ్లీలో కోమటిరెడ్డి మాట్లాడుతూ 'బీఆర్ఎస్ కు రోడ్లపై అవగాహన లేదు. ఉప్పల్ ఫ్లై ఓవర్ ను ఆరేండ్లు ఖాళీ గా పెట్టారు. గత పాలకులకు ఎంతసేపు పైసలు వచ్చే కాళేశ్వరం తప్ప రోడ్లను పట్టించుకోలేదు. కమిషన్ తీసుకుని కూలిపోయే కాళేశ్వరం కట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కోసం నాలుగు లైన్ల రోడ్లను ఆరు వందల కోట్లతో వేసుకున్నారు. లక్ష కోట్ల విలువ చేసే ఓఆర్ఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. హరీశ్‌రావుకు దబాయించడం తప్ప పని చేయడం తెల్వదు.



## అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు

● అదానీ అవినీతికి మోడీ ముసుగు ● అదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే ● అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా ● హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా ● రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు ● ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపుర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. వివరాలు 2లో

## ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

●గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం ●సిఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ.100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల రూపాయలను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తులేదా అంటూ ప్రశ్నించారు. వందకోట్ల సహాయం ఎందుకు అడిగారు? ఎందుకు ఇస్తామన్నారు?.. ఇవన్నీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని సవాల్ చేస్తున్నా.. రేవంత్ అయినా రాహుల్ గాంధీ అయినా.. ఏ ప్రాతిపదికన అదానీ మీద చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రశ్నించారు. ఒక సాక్ష్యం చూపిస్తారా అంటూ సవాల్ విసిరారు. మన మీడియా వివరాలు 2లో

## జమిలి కోసం జేపీసీ.. 31 మందితో కమిటీ !




**తొలిఅక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 18:** జమిలి ఎన్నికలకు సంబంధించి కేంద్రం జేపీసీ (జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని ఏర్పాటు చేసింది. పీపీ చౌదరి చైర్మన్‌గా మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో 21 మంది లోక్‌సభ ఎంపీలు, 10 మంది రాజ్యసభ ఎంపీలు ఉంటారు. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ వాద్రా పేరును ప్రకటించారు.కాగా, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌కు సంబంధించి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన బిల్లులను ఈ కమిటీ పరిశీలిస్తుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ రేపు (గురువారం) లోక్‌సభలో జేపీసీ ప్రతిపాదనను ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ సమావేశాల వివరాలు 2లో

## ఆటో డ్రైవర్ల వేషధారణలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు




**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** ఆటో డ్రైవర్ల యూనిఫామ్ లు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం అసెంబ్లీకి వచ్చారు. ఆటోను నడుపుకుంటూ అసెంబ్లీకి కేటీఆర్ వెళ్లారు. ఆటో డ్రైవర్లకు ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆటో డ్రైవర్ల వేసుకునే ఖాకీ చొక్కాలు ధరించి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అసెంబ్లీకి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. అంతే కాకుండా ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని బీఆర్ఎస్ కోరింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. నిన్న అసెంబ్లీలో లగచర్ల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ తో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధు లు, అసెంబ్లీకి నల్ల చొక్కా లు, చేతులకు బేడీలు వేసుకొనిఅసెంబ్లీకి వచ్చారు. ఆటోరిక్షాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీకి వచ్చిన విషయమై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో రిక్షా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

## ధరణి స్థానంలో భూ భారతి

● ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు ● ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం ● ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు ● అన్ని వర్గాలతో చర్చలు..సలహాలతో కొత్త చట్టం ● వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు ● గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం ● అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం ● గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** తెలంగాణ భూభారతి 2024 బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన ధరణి, ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేశామని మంత్రి తెలిపారు. దొరల గడీల్లో కూర్చుని తయారుచేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ నాలుగు గోడల మధ్యన కూర్చొని ధరణి పోర్టల్ తెచ్చారని, వేల పుస్తకాలు చదివిన మేధావి తెచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టంతో లక్షల సమస్యలు వచ్చాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన ధరణి, ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేశామని మంత్రి తెలిపారు. హరీష్ రావు తమకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సూచనలను కూడా బిల్లులో పొందుపరచామన్నారు. దొరల గడిల్లో కూర్చుని తయారుచేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. ముసాయిదా బిల్లును వెబ్‌సైట్‌లో వివరాలు 2లో

## లోటుపాట్లు సరిచేసుకుంటాం

● అక్రమార్కులను వదిలేది లేదు.
● 5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
● హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి







## ధరణి పేరుతో భారీగా భూదందా బదలాయింపు

- భూమాయతో కాళేశ్వరంను మించిన అవినీతి
- భూముల మాయపై ఫోరెన్సిక్ ఆడిట్
- డిప్యూటి సిం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

## గజ..గజ..సింగిల్ డిజిట్‌కే పడిపోయిన ఉష్ణోగ్రతలు

● వణుకుతున్న ప్రజలు

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదలై.. ఉదయం 10 గంటల దాకా చలి తగ్గకపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం గజగజ వణికిపోతున్నారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా హైదరాబాద్‌లో 6.2 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 7డిగ్రీలు, మెదక్‌లో 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శీతలగాలుల నేపథ్యంలో ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.



## ఎఫ్‌డిసి చైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

**- అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి**



# జమిలి కోసం జేపీసీ.. 31 మందితో కమిటీ !

(మొదటి పేజీ తరువాయి)

చివరి వారంలో ఈ జేపీసీ కమిటీ తన నివేదికను సమర్పించనుంది. **జమిలి ఎన్నికల జేపీసీ కమిటీ సభ్యులు వీరే !...** పీపీ చౌదరీ, డాక్టర్ సీఎం రమేష్, బన్సూరీ స్వరాజ్, పరుషోత్తం భాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాల్ రామ్, భర్తృహరి మహతాబ్, డాక్టర్ సంబిత్ పాత్ర, అనిల్ బాలుని, విష్ణు దత్ శర్మ, ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కళ్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వగణపతి, జీఎం హరీష్ బాలయోగి, సుప్రియా సూలే, డాక్టర్ శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేని.. ప్రస్తుతానికి లోక్‌సభ నుంచి ఎంపికైన 21 మంది సభ్యుల పేర్లను మాత్రమే కేంద్రం వెల్లడించారు. మిగిలిన 10 మంది రాజ్యసభ ఎంపీల పేర్లను త్వరలోనే ప్రకటించనున్నారు.

## ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

**- అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి**



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా దిల్‌రాజు బుధవారం ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్టీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్టీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

## లగచర్ల దాడి కేసులో ఊరట

**- నిందితులకు బెయిల్ మంజూరు**



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:**లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితులందరికీ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌ను మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా నిందితులు అందరికీ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పట్నం నరేందర్ రెడ్డి రెండు 50 వేల ష్యూరిటీలు, మిగతా వారు 20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణ హాజరుకావాలని పట్నం నరేందర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ స్థాపనపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఇతర రెవెన్యూ అధికారులపై స్థానికుల దాడి జరిగింది. ఈ దాడిలో అధికారులు ప్రయాణిస్తున్న వాహనాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి జరగడంతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించింది. స్థానికులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్‌తో కలిసి ఈదాడి ఎలాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## విద్యార్థులకు జరిగిన నష్టానికి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : హరీశ్‌రావు

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్ఎంఎస్/బీఏఎంఎస్ చేసిన వారికి స్థానిక కోటా పరిధిలోనే పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించాల్సి ఉంటుందని హైకోర్టు తేల్చిచెప్పడంపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. మెడికల్ అడ్మిషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం లోకల్ కోటా నిబంధనలు స్థానికుల అవకాశాలను దెబ్బతీస్తాయని తాము ఆనాడే చెప్పామని గుర్తుచేశారు. ఈరోజు కాంగ్రెస్ తెచ్చిన లోకల్ కోటా నియమాలను హైకోర్టు రద్దు చేసిందని తెలిపారు. ఎంబీబీఎస్ అడ్మిషన్లు ఆ తప్పుడు నియమాలతో జరిగినందువల్ల వందలాది మంది స్థానిక అభ్యర్థులకు నష్టం జరిగిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన స్పష్టం చేశారు.

# అవినీతిపై చర్చకు ప్రధాని వెనకడుగు

(మొదటి పేజీ తరువాయి)

అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు. అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.

# ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ముందు, న్యాయస్థానాల ముందు, ప్రజలముందు ఆధారాలు చూపించకుండా.. విమర్శలు చేయడం సరికాదన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో వరుసగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న పార్టీ.. ఇవాళ ఫ్రస్టేషన్‌లో అదానీ మాట మాట్లాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొరపాటు చేసిందని, కేంద్రం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నిరూపించగలదా అంటూ ప్రశ్నలు గుప్పించారు. మాటమీద నిలబడే సత్తాలేక.. ఇవాళ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిగా సరైన పాలన లేదని.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి మీద విచారణ లేదని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా అన్నిరకాల వైఫల్యంతో.. 12 ఏళ్లలో రావాల్సిన ప్రజావ్యతిరేకతను 12 నెలల్లోనే కూడగట్టుకున్నారన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం మీద, మోడీ మీద వ్యక్తిగత విమర్శలు చేస్తూ.. రేవంత్ రెడ్డి ధర్నా చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వైపే ఉన్నారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులేనంటూ కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతే.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం.. రేవంత్ రెడ్డిని హెచ్చరించిందా అంటూ కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు. అందుకే రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పాట పాడుతున్నాడా అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ బొమ్మ బొరుసు లాంటి వ్యక్తులు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దొందూ దొందే అని.. ఈ రెండు పార్టీల పాలనకు తేడా లేదని అన్నారు. ప్రజలను వంచించడంలో తెలంగాణ సంపదను దోచుకోవడంలో, కుటుంబ పరిపాలన తీసుకురావడంలో, కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి తేడా లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో.. ఆ రెండు పార్టీల పనిచేసే తీరు ఒక్కటేనన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మూకుమ్మడిగా.. ప్రజాతీర్పును అగౌరవపరిచిన పార్టీలు నాడు బీఆర్ఎస్, నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పీఏసీ ఛైర్మన్‌గా, ఎంపీ అభ్యర్థిగా.. కాంగ్రెస్ నియమించడం కంటే బలమైన దోస్తీ ఉంటుందా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ ధనిక రాష్టాన్ని అప్పుల కుప్పగా కేసీఆర్ మారిస్తే.. రేవంత్ రెడ్డి మరింత దిగజారుస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఎవరు, ఎప్పుడు అప్పులిస్తరో తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదంటూ విమర్శింటారు.

# ధరణి స్థానంలో భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి 40 రోజులు అభిప్రాయాలు సేకరించామన్నారు. 33 జిల్లాల్లో ప్రజల అభిప్రాయాలు తీసుకొని కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు.కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన దరావత్ రవి అనే బీఆర్ఎస్ ఎంపీటీసీ తన వద్దకు వచ్చారని, ఆ గ్రామంలో సర్వే నంబర్ 149 నుంచి 160 లో ఉన్న భూమి ధరణి వచ్చాక అటవీ భూమిగా మార్చారని చెప్పారన్నారు. వారి స్థానిక ప్రజాప్రతినిదులకే ధరణి న్యాయం చేయలేదన్నారు. అలాంటి వారికి న్యాయం చేసేలా కొత్త చట్టం తీసుకువచ్చామని చెప్పారు. 18లక్షల ఎకరాలు పార్ట్ బిలో ఉందన్నారు. గతంలో ఆ భూమికి పాస్ బుక్కులు ఉంటే ఎందుకు పార్ట్ బి లో చేర్చారని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా పార్ట్ బి లోని భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అబాది, గ్రామ కంట భూములకు పరిష్కారాలు ఈ కొత్త చట్టంలో ఉన్నాయన్నారు. పొజిషన్‌కు, పాసుబుక్కులో ఉన్న భూ విస్తీర్ణ వ్యత్యాసాలను సరిచేసే అవకాశం ఉందన్నారు.మ్యుటేషన్‌పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో ఆధ్వర్యంలో అప్పీల్ అథారిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారసత్వ ఆస్తుల అభ్యంతరాలపై అప్పిల్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. క్రాస్ చెక్ చేసి మ్యూటేషన్ చేసే అధికారం ఆర్డీవోకి కొత్త చట్టంలో కల్పిస్తుందన్నారు. సభ్యుల నుంచి మంచి సూచనలు వస్తే ఈ బిల్లులో చేర్చడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని స్పష్టం చేశారు. ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ఆర్డిఓ, కలెక్టర్ అప్పీల్ అథారిటీగా ఉంటారన్నారు. ఆ తర్వాత అప్పీల్ చేసుకోవడానికి ఒక ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 2020 కి ముందు 9,24,000 సాధబైనామ దరఖాస్తులు చేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.అర్ధరాత్రి అసెంబ్లీ బిజినెస్ ఎజెండాపై విపక్షాల గరం : అసెంబ్లీ బిజినెస్ ఎజెండాను ప్రభుత్వం అర్ధరాత్రి 12గంటల తర్వాత పెట్టడం సమంజంగా లేదంటూ ప్రతిపక్ష సభ్యులు ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో భూ భారతి బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆ వెంటనే చర్చ పెట్టడంపై బీఆర్ఎస్ సహా ఎంఐఎం, బీజేపీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని, అర్ధరాత్రి 12గంటల వరకు అసెంబ్లీ బిజినెస్ ఎజెండా కనిపించడం లేదన్నారు. ఒక బిల్లుపై మాట్లాడాలంటే కనీసం 12గంటల సమయం అవసరమన్నారు.ఇప్పుడే బిల్లు పెట్టి ఇప్పుడే సలహాలు, సూచనలివ్వమంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి పొరపాట్లు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీష్ మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటల తర్వాతా బిజినెస్ ఎజెండా పెట్టడాన్ని తప్పుబట్టారు. ఇది శాసన సభలో సభ్యుల హక్కులను ఈ సభ ఉల్లంఘిస్తుందని విమర్శించారు. బిల్లుపై కనీసం ఒక రోజు వర్కింగ్ డే ముందే మాకు అమెండ్మెంట్ పంపాలని కోరారు. సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భూ భారతి ప్రాధాన్యతతో కూడిన బిల్లు కావడంతో దీనిపై సభ్యులకు అధ్యయనానికి ఈ రోజు సమయమిచ్చి రేపు బిల్లుపై చర్చ పెట్టాలని కోరారు.

# లోటుపాట్లు సరిచేసుకుంటాం

- అక్రమార్కులను వదిలేది లేదు.
- 5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:**లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుంది. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెట్టింది. సాంకేతికంగా కూడా మరింత బలంగా తయారవుతుంది. గత 5 నెలల్లో హైడ్రా దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుంది. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలే. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ పక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుంది. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టాం.. చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతాం. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది.

# ఆటో డ్రైవర్ల తీర్మానానికి బీఆర్ఎస్ వాయిదా

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:** ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది. కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

# ధరణి పేరుతో భారీగా భూదందా బదలాయింపు

- భూమాయతో కాళేశ్వరంను మించిన అవినీతి
- భూముల మాయపై ఫోరెన్సిక్ ఆడిట్
- డిప్యూటి సిం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్18:**తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు. వ్యక్తిగత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్‌-బి భూములన్ని సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నామని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్‌-బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోమ్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని నిజాలూ నిగ్గు తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

## జమ్ముకశ్మీర్‌లో అగ్ని ప్రమాదం.. ఆరుగురి మృతి

**తొలిఅక్షరం/శ్రీనగర్, డిసెంబర్ 18:** జమ్ముకశ్మీర్‌లోని కథువాలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శివనగర్‌లోని ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇల్లంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఊపిరాడక ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని చికిత్స నిమిత్తం కథువాలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, అగ్ని ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఇంటికి మంటలు అంటుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎంపిక

- ఎమ్మార్పీఎస్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో
- అధ్యక్షులుగా ఈదునూరి వెంకన్న - ప్రధాన కార్యదర్శిగా కొమ్ము కార్తీక్
- ఎమ్మార్పీఎస్ భవిష్యత్ తరాలకు పునదులుగా ఏబిసిడి వర్గీకరణ న్యాయమైనదే !

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 18:**వరంగల్ జిల్లా నెక్కొం మండలంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు నెక్కొండ మండల ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ, ఆధ్వర్యంలో మండల ఎమార్పిఎస్ కమిటీ నాయామకానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్లపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఎమ్మార్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్, ఎస్ఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం రమేష్, మారంపెల్లి కొమ్మాలు ఆధ్వర్యంలో మండల కమిటీ వేయడం జరిగింది. వెనుకబడిన కుటుంబాలకు, నిరుపేదలకు అండగా నిలుస్తూ.. జాతి కోసం సమాజం కోసం వాళ్ళ సొంత పనులను కూడా లెక్క చేయకుండా.. ప్రజా శ్రేయస్సుకోసం ఎవరికి ఏ కష్టం వచ్చినా.. మేంఉన్నాము అంటూ ముందుండి పలు కార్యక్రమాలు చేస్తూ.. ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా స్థానం సంపాదించుకొని, నేడు జాతి మనుగడ కోసం, ఔన్నత్యం కోసం నాయకులుగా గుర్తింపు స్థాయికి చేరుకోగలగడం ఎంతో గర్వించదగ్గ విషయం అని స్థానిక



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.. నూతన కమిటీ ఎంపిక చేయడంలో వీరిని అధ్యక్షులు గా ఈదునూరి వెంకన్న మాదిగ, ప్రధాన కార్యదర్శి గా కొమ్ము కార్తీక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బిర్రు యాకంభ్రం, ఆలువాల లక్ష్మణ్, బిర్రు కమల్ హాసన్, సహాయ కార్యదర్శులుగా తడుగుల జనార్ధన్, మూసిపట్ల జానకిరామ్, ఇడంపాక స్వామి, ఎంపిక చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు కందిక చిన్నకేశవులు, వివిచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్ వివిధ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి ఇరుముడి కట్టు

- అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హన్మాండ్లు ఝన్సీ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 18:** మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు నిర్వహించబడిన ఇరుముడి మహొత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మహొత్సవానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులందరూ భక్తి మరియు ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో పాల్గొనగా, ఈ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, వాటిని ముందుకు తీసుకువెళ్లడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. భక్తి శ్రద్ధలతో నిండి, ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మహత్తరమని ఆమె అన్నారు. ఈ మహొత్సవంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్,మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షు రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ వెంకన్న నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుడికంటి యాకన్న, జాటోత్ వెంకన్న,రాంబాబు, రాంచరణ్ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు,ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాలపై విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర

- చిన్నారులకు కాకతీయుల చరిత్రను వివరించిన ఉపాధ్యాయులు



**తొలి అక్షరం/గణపురం:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మండలంలోని చెల్పూర్ ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చారిత్రక కట్టడాలపై విజ్ఞాన విహారయాత్ర లో భాగంగా బుధవారం సందర్శించారు. మొదట ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయానికి సందర్శించి అనంతరం కోటగుళ్ళకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గారికి కాకతీయుల చరిత్రను వాటి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వారి వెంట పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రానికి చెందిన బత్తుల మల్లయ్య ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మైనార్టీ జిల్లా నాయకులు మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటే మియా, టౌన్ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**తొలి అక్షరం/పాపన్నపేట డిసెంబర్ 18:** మతిస్థిమితం లేక ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా బిలాల్ పూర్ గ్రామానికి చెందిన బలుపాటి ఆనంద్ (33) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్నిరోజులుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈనెల 15న ఇంట్లో నుండి బయటకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. బుధవారం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున చెట్టుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఉండటాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం అందిం చడంతో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆనవాళ్లను ఆధారంగా మృతి చెందింనది ఆనంద్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. మృతుడి అన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# 24వ మండల పూజ మహొత్సవంలో రాష్ట్ర(బిజెపి) నాయకురాలు వాంకుడోత్ స్వరూప





**తొలిఅక్షరం,నర్సంపేట, డిసెంబర్ 18:** నర్సంపేట నియోజకవర్గంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు వాంకుడోతూ స్వరూప అమిత్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యేఅభ్యర్థికంభంపాటిపుల్లారావు,దేవాలయ కమిటీ అధ్యక్షులు సైపా సురేష్,పెండ్యాల యాదగిరి,మాజీ పట్టణ అధ్యక్షులు నాగరాజ్ సింగ్, మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్,ఓ,బి సి,జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము,దళిత మోర్చా నాయకులు పృథ్వి రాజ్,ఖానాపూర్ మండల అధ్యక్షులు అబోతు రాజు,శేఖర్, బుసనిలు పాల్గొన్నారు.

# సరైన వాహన పత్రాలు లేకపోతే కేసులు నమోదు చేస్తాం: ఎస్సై చిర్ర రమేష్ బాబు..



**తొలి అక్షరం/నెల్లికుదురు డిసెంబర్ 18:** వాహన దారులు సరైన వాహన పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు హెచ్చరించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వాహనల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పోలీసులు తనిఖీ చేసిన సమయంలో వాహన పత్రాలు,లైసెన్స్ కల్గి ఉండాలని లేని వారికి జరిమానా విధించడం జరుగు తుందన్నారు. హెల్మెట్ తప్పక ధరించి ప్రభుత్వ నిబంధనలను పాటించా లన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శతాబ్దిక వృద్ధురాలు మృతికి నివాళులు అర్పించిన బీఎస్పీ పార్టీ నేత బుర్రి సాగర్



**తొలిఅక్షరం,నర్సంపేట డిసెంబర్ 18:** నర్సంపేట నియోజక వర్గంలోని దుగ్గొండి మండల కేంద్రం గ్రామానికి చెందిన నల్లబెల్లి నాగమ్మ అనే శతాబ్దిక వృద్ధురాలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఎస్పీ పార్టీ నేత బుర్రి సాగర్ ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్పు ఇవ్వడం జరిగింది ఈ కార్య క్రమంలో తునుగుల శ్రీకాంత్, తో పాటు మండల అధ్యక్షులు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేషనల్ ఫెస్టివల్‌లో పాల్గొనే విద్యార్థులకు తపస్ ఆర్థిక సాయం

**తొలి అక్షరం/పాపన్నపేట,18 డిసెంబర్:** మధ్యప్రదేశ్ లోని బోపాల్ లో జరగనున్న నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ప్రోగ్రాం కు హాజరవుతున్న పాపన్నపేట విద్యార్థులకు విద్యావేత్త మామిడి సుధాకర్ రెడ్డి తమవంతు సహాయంగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ చెక్కును తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం పాపన్నపేట మండల శాఖ అధ్యక్షుడు మంగ నర్సింలు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ కు బుధవారం అందజేశారు. ఈనెల 21, 22 తేదీలలో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ తరఫున పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా బాధ్యులు ప్రసాద్ రెడ్డి,వడ్ల ప్రవీణ్, ఉపాధ్యాయులు అంజాగౌడ్ ,ప్రవీణ్ ,కృష్ణ కాంత్ , ఇందిర, కవిత తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్.. తస్మాత్ జాగ్రత్త..!!: ఎస్సై చిర్ర రమేష్ బాబు...




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 18:** సైబర్ క్రైమ్ నేరస్తులపట్ల అప్రమ త్తంగా ఉండాలని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు సూచించారు.ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట,గూడూరు మండల కేంద్రల్లో సైబర్ నేరగాళ్ళ ఘరానా మోసాలు బయటపడ్డాయని ఈనేపథ్యంలో మండల ప్రజలుసైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు.ఏఎస్ఐ నంటూ మినీ బ్యాంక్ నిర్వహనునికి ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేయించుకున్న సైబర్ నేరగాళ్లు పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐని మాట్లాడుతున్నానని మాటలు కలిపి,ఎస్సై కూతురు హాస్పటల్ లో ఉందని, ఆరోగ్యం బాగాలేదని ట్రీట్మెంట్ కు డబ్బులు కావాలని,క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని కోరిన సైబర్ నేరగాళ్ళు కొద్ది సేపటి తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలిసి పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు.అందువలన ప్రజలు ఎవరు కూడా పోలీసు లమని ఫోన్ చేసి డబ్బులు పంపమంటే పంపి మోసపోవద్దని,సైబర్ నేరస్థుల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని,ఎవరైనా ఈ విధంగా సైబర్ నేరాలకు పాల్పడేవారు వినూత్న పద్ధతిని అవలంబించడం జరుగు తుందన్నారు.మి అబ్బాయిని గంజాయి కేసులో ఉన్నడని లేనియెడల కేసులు నమోదు చేయడం జరుగుతుందనిఫోన్ పే ద్వారా డబ్బులు పంపమని లేక ఓటిపి చెప్పమని కోరడంతో గుర్తు తెలియని వారికి మన వ్యక్తి గత విషయాలు తెలియపరిచినచో వారి చేతిలో మోసపోవడం జరుగు తుందన్నారు.ఇలాంటి ఫేక్ కాల్స్ చేసినట్లయితే వెంటనే 1930 నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

# సమస్యల సాధనకై పోరాటాలే శరణ్యం..!!

• సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య...



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 18:** ప్రజా సమస్యల సాధనకై పోరాటాలే శరణ్యమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపు నిచ్చారు.బుధవారం మహబూబాబాద్ పట్టణం పెరుమాండ్ల భవన్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ వార్డు భాద్యుల సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి .నాగయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారమే ఏజండా గా వార్డు బాద్యులు ఉద్యమాలు రూపొందించాలని పిలుపు నిచ్చారు.మహబూబాబాద్ పట్టణంలోని 36వార్డులో కమిటీలు వేసి సమస్యల అధ్యాయనికి ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రజలనుండి అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు.పోడుభూములకు పట్టాలు స్మశాన వాటికలు పింఛన్ రేషన్ కార్డులు సైడ్ డ్రైన్ సీసీ రోడ్లు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అలాగే రాష్ట్ర ప్రకటించిన ప్రకటించిన 6గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలనీ అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లేని వెడల ప్రభుత్వ భూములలో జండాలు పాతి పట్టణంలోని ఇండ్లు లేని వాళ్లకు ఇంటి స్థలాలు ఇస్తామని అలాగే స్థానిక సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లోసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు టూ టౌన్ ఏరియా కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు చింపిరి యాకయ్య బానోతు వెంకన్న హేమ నాయక్ కుమ్మరి కుంట్ల నాగన్న చాగంటి భాగ్యమ్మ నక్క సైదులు తదితరులు పాల్గున్నారు.

# హ్యాట్సాఫ్ నేహా..

• ఇంటర్ యూనివర్సిటీ స్విమ్మింగ్ ఛాంపియన్‌కు ఎంపికైన బుచ్చిబాబు కుమార్తె మొగుళ్ళ నేహా ..



**తొలి అక్షరం/నెల్లికుదురు(మహబూబాబాద్):** అథ్లెటిక్ అసోసియేషన్ తరపున జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ స్విమ్మింగ్ ( మెన్స్ అండ్ ఉమెన్) ఛాంపియన్ పోటీలకు ఎంపికైన ఎన్నారై మొగోల్ల బుచ్చిబాబు కుమార్తె స్నేహకు హేట్సాఫ్. అంటూ మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎన్నారై మొగోల్ల బుచ్చిబాబు కూతురు సీఎంఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం సిఎస్సి చదువుతున్న ముగ్గుల స్నేహ జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మెన్స్ అండ్ ఉమెన్స్ విభాగంలో ఛాంపియన్షిప్ ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తమిళనాడు రాష్ట్రంలో జరిగిన పోటీలకు ఎంపికై ఛాంపియన్షిప్ సాధించడం జరిగింది. స్నేహ చాంపియన్షిప్ సాధించడం పట్ల మహబూబాద్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం ఆనందం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తల్లిదండ్రులు విదేశాల్లో ఉన్నప్పటికీ తన చదువు కోసం ఇక్కడ ఉండి చదువుకుంటున్న మొగుళ్ల నేహా చదువులో రాణించడంతో పాటు సిమ్మింగులు రాణించడం అభినందనీయమని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గణేష్ మహారాజ్‌కి ప్రత్యేక పూజలు

• చేసిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్ • మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధనుర్మాసం సంకష్టహర చతుర్థి వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్18:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణానికి చెందిన మెయిన్ రోడ్డు సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ధనుర్మాసం సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి శ్రీ బండారి రమేష్ పాల్గొని ధనుర్మాసం సంకష్టహర చతుర్థి పూజలు గణనాథుడికి, శివుడికి పూజలు చేశారు. మలగారి సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి దంపతులు, గజవాడ నర్సింలు, అంతటి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు ఓం ప్రకాష్, మహావీర్, సురేందర్, సుదీప్ దంపతులు,షుగన్ చందు దంపతులు, పి గోపాల్, కత్తి శేకరప్ప, మాజీ మార్కెట్ చైర్పర్సన్ ఎలుగమని యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు యుగేందర్ ,కో ఆప్షన్ మెంబర్ కిషోర్ అబిలాస్ డాక్ట గణేష్ , డాక్టర్ రవికుమార్ కరుణాకర్, సంతోష్ ఆలయ పూజారి రాజన్ పండిత్ శుక్లా, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# దూదిమెట్ల కౌసల్య సంవత్సరికానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతీమణి దూదిమెట్ల కౌసల్య సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,ఆయనతోపాటు నర్సంపేట నెక్కొండ పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు బండి శివకుమార్,మండల నాయకులు సాయి కృష్ణ,ఈదునూరి ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్,పోలిశెట్టి భాను,రెడ్లవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల చంద్రయ్య, రావుల రాజు మాజీ ఎంపీటీసీ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో పలు టెండర్లు



**తొలి అక్షరం/పాపన్నపేట డిసెంబర్ 18:** ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు సీల్ టెండర్ కం బహిరంగ వేలంలో కొబ్బరి కాయలుకు1.కోటి 11.లక్షల 20వేలు %ళి 1,11,20000 రి% కు డి. లింగోజి మెదక్ హక్కు పొంది ఉన్నారు,పూజ సామాగ్రి 17లక్షలకు %ళి 17.00000 రి% బి.నర్సింలు గౌడ్ నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు. మరియు ఒడిబియ్యం 1.కోటి 09. లక్షల 50 వేలకు %ళి1,09,50,000 రి% కు పి. జీవన్ రెడ్డి నాగ్సన్ పల్లి గారు హక్కు పొంది ఉన్నారు.తలనీలాలు 8లక్షల 30వేలు %ళి 8,30,000 రి% కు దుర్గారావు ఖమ్మం గారు హక్కు పొంది ఉన్నారని ఆలయ కార్యనిర్వహణా అధికారి చంద్రశేఖర్ తెలిపారు.ఈ టెండర్లకు దేవాదాయ శాఖ నుండి స్పెషల్ ఆఫీసర్ కె.సుధాకర్ రెడ్డి సహాయ కమిషనర్ గారు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,పోలీస్ సిబ్బంది టెండర్ దారులు పాల్గొన్నారు.





# రాచకొండ రఘునాథ్ కుమారుడి రిసెప్షన్‌కి హాజరైన మారం రాము

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాథ్ , కుమారుడు హృతిక్ – స్నేహా ల రిసెప్షన్,కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, సీనియర్ నాయకులు కారింగుల సురేష్, సీనియర్ నాయకులు గరికపాటి శ్రీనివాస్, పోరాండ్ల శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెరుకు లెనిన్, రాపాక విజేందర్, లావుడ్య మహేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిదురుల సత్యనారాయణని పరామర్శించిన మాధవరెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదురాల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి యొక్క స్వగృహంలో కలిసి పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయనతోపాటు నర్సంపేట నెక్కొండ టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, ఈదునూరి ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల కొరకు మహిళా అభ్యర్థుల నుండి ఆహ్వానం...

- ప్రిన్సిపాల్ డాక్టర్, ఎం. స్వప్న రెడ్డి..



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్)డిసెంబర్ 18:** అతిథి అధ్యాపకుల కొరకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సప్నరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫార్మసీ మహిళా కళాశాల మహబూబాబాద్ నందు బి. ఫార్మసీ బోధనాంశములలో ఫార్మస్యూటిక్స్(1), ఫార్మకాలజి (1), ఫార్మకెమిస్ట్రీ (1) 2024-25 విద్యా సంవత్సరమునకు గాను అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని, అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు బి. పార్మసీ, యం. ఫార్మసీ మరియు సర్వీస్ సర్టిఫికేట్స్ జిరాక్స్ ప్రతుల్ని తేది. 21/12/2024 సాయంత్రం 4:00 గంటల లోపు సంబంధిత సర్టిఫికెట్లతో కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.ఇట్టి సమాచారం జిల్లా పౌరసంబంధాల అధికారి, రాజేంద్రప్రసాధ్ మహబూబాబాద్ వారిచే జారీచేయనైనదని వెల్లడించారు.

# తెలంగాణ EDCET ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లను (CETs) నిర్వహించాలి

**● డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి ప్రొఫెసర్‌ను నియమించాలి: ఏబీవీపీ డిమాండ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్18:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి TGCHE చైర్మన్, TGCETS-2025 యొక్క కన్వీనర్‌లుగా వ్యవహరించడానికి సంబంధిత విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్‌లతో సంప్రదించి, వివిధ UG మరియు PG ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లను (CETs) నిర్వహించేందుకు అధికారులు/ప్రొఫెసర్‌లను నియమించారు. TG EDCET ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లను (CETs) నిర్వహించేందుకు గాను ప్రొఫెసర్ బి. వెంకట్రామ్ రెడ్డి, ఫిజిక్స్ ప్రొఫెసర్, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ నియమించడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత ముఖ్యమైన అంశాన్ని డిపార్ట్మెంట్ తో సంబంధం లేకుండా ఏ విధంగా కేటాయిస్తారని ప్రశ్నించారు. పదవి విరమణ పొందిన వారి సేవలను ఉపయోగించుకోవచ్చు ఎంతోమంది సీనియర్ ప్రొఫెసర్స్ ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో కూడా ఎంతోమంది సీనియర్ ప్రొఫెసర్స్ ఉన్నారు. ఈ విధంగా మీరు నిర్ణయం తీసుకున్నప్పుడు లా సెట్ కన్వీనర్ కి ఎందుకు ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రొఫెసర్ ని నియమించలేదు. పంచడానికి ఇది పదవి కాదు సంబంధిత విషయ పరిజ్ఞానంతో కూడిన అకాడమిక్ పొజిషన్ కాన్ఫిడెన్షియల్ వర్క్ వుంటుంది. విషయ పరిజ్ఞానం లేని ఫిజిక్స్ ప్రొఫెసర్ ప్రశ్నపత్రాల



నాణ్యతను ఏ విధంగా అంచనా వేయగలడు. ఇప్పటికే గ్రూప్ 1 మరియు తదితర ఎంట్రన్స్ లలో జరిగిన అవకతవకల వల్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులలో ఉన్నారు. ఇంత ముఖ్యమైన అంశాన్ని నవ్వులాటగా తీసుకోవడం సరికాదు. వెంటనే నిర్ణయాన్ని సమీక్షించుకొని విద్యారంగంలోనే ఉన్నవారికి ఇవ్వాలి. ఇలాంటి విచిత్రమైన నిర్ణయం కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురైతే ప్రభుత్వం బాధ్యత నిర్వహించవలసి ఉంటుంది. MED ,BEDలు ఉన్నాయని , గతంలో ఆ డిపార్ట్మెంట్ కు ఇన్చార్జిగా పని చేశారనే సాకుతో వీసీలు ఇలా ఇతర డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ల పేర్లలను రిఫర్ చేయడం దాని గురించి ఉన్నత విద్యా మండలి ఆమోదించడం అనేది విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా ఉంది. విద్యా విభాగంలో MED ,BED వున్నవారు సీనియర్ ప్రొఫెసర్స్ చాలా మంది వున్నారు అతడికే ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది. గతంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో రెండుసార్లు నిర్వహించడం జరిగింది అక్కడ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లేదు ప్రైవేట్ కాలేజీలు ఉండడంతో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్స్ ని తీసుకొని నిర్వహించడం జరిగింది. ఇ ప్పుడు ఎందుకు ఉస్మానియాని నిర్లక్ష్యం చేస్తున్నారు. పైరవీల తో పదవులు పొందిన అధికారులు తమ అనుచరులకు అర్హత లేకున్నా పదవులు అంట కట్టడం సరైనది కాదు. అదేవిధంగా TG PECET విషయం లో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ను కన్వీనర్ గా నియమించాలి కానీ JNTUలో ఉన్న ఫిజికల్ డైరెక్టర్ ను PECETకు ఏ విధంగా కన్వీనర్ గా నియమిస్తారు. ఫిజికల్ డైరెక్టర్ ఆటలు ఆడిపిస్తాడు కానీ పాటలు చెప్పడు, పరిశోధనలు చేయడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అనేది బోధనకు సంబంధించింది ఆటలాడడానికి సంబంధించిన మాత్రమే కాదు. ఈ మాత్రం పరిజ్ఞానం లేని వారు మన ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా ఏ విధంగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ విధంగా ఒంటెద్దు పోకడ ఏకపక్ష నిర్ణయాలు ఉన్నత విద్యా మండలికి తగదు అందర్నీ సంప్రదించి సరైన నిర్ణయం తీసుకోవాలి. నిర్ణయాలు అనేవి ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకొని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ విభాగంలోని సీనియర్ ప్రొఫెసర్స్ ని లేదా పదవి విరమణ పొందిన ప్రొఫెసర్స్ ని నియమించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల విద్యార్థులకు నష్టం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే ఏబీవీపీ ఉద్యమాన్ని చేపడుతుందని ఏబీవీపీ హెచ్చరిస్తుంది అన్నారు.

---

# ఏసుక్రీస్తు ప్రభువు అందరికి దేవుడు..!!

**● జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస వెంకట్ రెడ్డి..**





**తొలి అక్షరం/నెల్లికుదురు డిసెంబర్ 18:** సర్వ మానవాళికి ఏసు ప్రభువు అందరికీ దేవుడు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస వెంకట్ రెడ్డి అన్నారు. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో క్రీస్తు సిలువ సహవాస సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన రాస వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు బోధనలు ప్రతి మానవాళి మనుగాడకు దోహద పడతాయని, క్రీస్తు బోధనలు పాటించినట్లయితే మానవుని ప్రేమ అనురాగం ప్రతి వ్యక్తి జీవితంలో మార్పు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి బ్రదర్ తీమోతీ, సంఘ సేవకులు వద్ది కమలాకర్, ఆకుల వీరన్న, స్థానిక నాయకులు బత్తిని పార్థసారథి కత్తుల, వెంకన్న జిలకర యాలాద్రి, కత్తుల రాములు పాల్గొన్నారు.

# 132 కె.వి. సబ్ స్టేషన్లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**తొలి అక్షరం/రామగిరి:** సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా లోని 132 కె.వి.సబ్ స్టేషన్ లో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్ రావు, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించేటప్పుడు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని కోరారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహణ కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు నూతన ఉపకరణాల ఉపయోగంపై ఉద్యోగులకు భద్రత పట్ల అవగాహన కల్పించాలని కోరారు. తదనంతరం పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, తనిఖీ బృందం సభ్యులు వి.నరేంద్రకుమార్, పి.అప్పారావు, పి.రాజ్ కుమార్, జి.నాగసాయి సందీప్, జి.కోదండరాం, కె.మదన్ గోపాల్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, డిజియం దూప్ సింగ్, మేనేజర్ కె.వి.రామారావు, డి.ఎస్.ఇ. నరసింహస్వామి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలి

**● జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**

**● నేడు ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సొంబ) డిసెంబర్ 18:** ప్రస్తుతం జరిగే శీతకాల అసెంబ్లీ సమావేశాల్లో గొల్ల కురుమల సమస్యల గురించి చర్చించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం బోల్లం అశోక్ మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ భూములను రక్షించి గొర్రెల కాపరులకు మూగజీవాల మేత కోసం కేటాయించాలన్నారు. కుక్కల దాడిలో, ఇతర కారణాలతో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా గొర్రెల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని... తదితర డిమాండ్ల సాధనకై నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాకు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం నాయకులు ఆమడగాని యాకయ్య, కొండ బిక్షం, కొండ రాము, లక్ష్మణ్, మద్దుల యాకన్న, దేగ కుమారస్వామి, ఆమడగాని రాజ్ కుమార్, ఉప్పలయ్య, ఆమడగాని ఐలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ కోసం కెటిఆర్ తహతహ

**● ఎంపి చామల హాట్ కామెంట్స్**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 18:** ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైందని.. మరో రెండు, మూడు రోజుల్లో పోలీసులు ఆయనను అరెస్ట్ చేస్తారని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేటీఆర్ అరెస్ట్‌పై అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడు అరెస్టు చేస్తారని కేటీఆర్ ఎదురు చూస్తున్నాడు.. ఆయనకు అరెస్టు కావాలనే ఇంట్రెస్ట్ చాలా ఎక్కువగాప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మీద విష ప్రచారం చేస్తూ కేసులు పెట్టించుకోవాలనే భావనలో ఆయన ఉన్నారని.. అరెస్టయి ట్రెండింగ్‌లోకి రావాలని కేటీఆర్ భావిస్తున్నట్టు ఉన్నాడన్నారు. ఎవరైనా సరే చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు.



# మెరుగైన విద్యుత్ కొరకు చర్యలు: పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్18:** నర్సంపేట పట్టణం లో మెరుగైన విద్యుత్ కు నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలో మెరుగైన విద్యుత్ కు చర్యలు చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు. పెండెం. రామానంద్అన్నారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ...నర్సంపేట పట్టణం ద్వారకపేట రోడ్డులోని బాలాజీ (కె ఎస్ ఆర్) మహిళా డిగ్రీ కళాశాల పరిధిలో నూతన ట్రాన్స్ ఫారం,దాదాపు 10 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని ఈరోజు బుధవారం నాడు ఏఈ, విజయ్ భాస్కర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, పట్టణంలోని 24వ వార్డుల్లో ఇప్పకే విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతూ మెరుగైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నామని అంతే కాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారలు, విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్న చోట నిర్మాణాలు చేపట్టడానికి విద్యుత్ డి ఈ,ఏ ఈ సహకారంతో ముందుకెళ్తూ నిర్మాణ పను లు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. విద్యుత్ అధికారులు,విద్యుత్ కార్మికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఎన్.ఆర్ ఎలక్ట్రికల్ షాపుని ప్రారంభించిన దాసరి అశోక్




**తొలిఅక్షరం,చెన్నారావుపేట డిసెంబర్18:** చెన్నరావుపేట మండల కేంద్రంలో స్థానిక లింగగిరి గ్రామంలో ఎక్స్ రోడ్డు (గూడూర్ నెక్కొండ రహదారి) వద్ద బూరుగు చిన్న సూరయ్య కుమాడు రాజా గౌడ్ నూతన ఎన్.ఆర్ ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన దాసరి అశోక్. ఈ సందర్భంగా దాసరి అశోక్ మాట్లాడుతూ...నెక్కొండ మరియు నర్సంపేట దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అందుబాటులో గృహ ఉపకరణాల ఎలక్ట్రికల్ కి సంబంధించిన పరికరాలన్నీ అందుబాటులో సరసమైన ధరల్లో లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాగితొజు వీరన్న, బూరుగు సుధాకర్, కూరపాటి స్వామి, అనువుల యాదగిరి, కుసుమ వేణులు పాల్గొన్నారు.


# మృతిని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 18:** చెన్నారావుపేట మండలం పాపయ్య పేటలో ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవలే బానోత్ సుమన్ హైదరాబాదులో యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది మృతుని కుటుంబం.. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు. మొగిలి వెంకట్ రెడ్డి సహకారంతో ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శంకర్ ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు మాజీ సర్పంచ్ బాలు నాయక్ నెక్కొండ బ్లాక్ ఉపాధ్యక్షుడు భాస్కర్ భూక్య రాజు భూక్య సాలమ్మ వీరన్న రామోజీ అమర్ సింగ్ చిన్న దసురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ధరణి ఇక భూభారతి.. ప్రతి కమతానికి భూధార్ నంబర్

- ప్రతి కమతానికి భూధార్ నంబర్
- ఆబాదీ భూములకు కూడా
- ఆన్ లైన్‌లో పహాణీలు
- భూసమస్యల పరిష్కారానికి అప్పీలేట్స్
- పెండింగ్ సాదా బైనామాలకూ పరిష్కారం
- నేడు అసెంబ్లీలో ఆర్ ఓఆర్ డ్రాఫ్ట్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్18:** ధరణి' పోర్టల్ ఇక 'భూ భారతి'గా మారనుంది.అలాగే ప్రతి కమతానికి ఒక భూధార్ నంబర్?ను జీయో రిఫరెన్సింగ్ ఇవ్వనున్నారు.తొలుత టెంపరరీ ఆ తరువాత పర్మినెంట్ భూధార్ నంబర్ కేటాయించనున్నారు.ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. ప్రైవేట్ ఏజెన్సీ టెర్రాసిస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధరణి పోర్టల్ నిర్వహణను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే అప్పగించింది. ధరణి స్థానంలో భూమాతను తెస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది.కానీ భూమాత పేరు ఇప్పటికే పలు రాష్ట్రాల్లో వాడుకలో ఉండటంతో భూ భారతిగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీంతోపాటు కీలకమైన కొత్త ఆర్ఓఆర్– 2024 బిల్లును కూడా అసెంబ్లీలోకి బుధవారం తీసుకురానుంది.దీంతో గత కొన్నేండ్లుగా భూ సమస్యలకు అప్పీళ్లు లేక కోర్టులకు వెళ్తున్న రైతులకు ఇక పరిష్కార మార్గం దొరకనుంది.ఈ మేరకు కొత్త ఆర్ ఓఆర్ చట్టంలో అప్పిలేట్ వ్యవస్థను ప్రభుత్వం తీసుకువస్తున్నది. మాన్యువల్ గా, ఆన్ లైన్ లో పహాణీల నిర్వహణ చేపట్టనున్నారు. దాదాపు 12–14 కాలమ్స్ తో రికార్డుల నిర్వహణ ఉంటుందని తెలుస్తుంది.**కోర్టు బాధలకు చెక్:** ఇక ఇప్పుడున్న ఆర్ ఓఆర్ చట్టం ప్రకారం ఒక భూసమస్య రిజెక్ట్ అయితే కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవడం తప్ప ఇంకో మార్గం లేకుండా పోయింది. ఇలా భూముల సమస్యలపై దాదాపు 3 లక్షల దాకా అన్ని స్థాయి కోర్టుల్లో కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. నెలలు,ఏండ్ల తరబడి ఆర్డర్ కోసం ఎదురుచూడటం,కోర్టు ఫీజులు, అడ్వకేట్ ఫీజులకు వేలల్లో,లక్షల్లో ఖర్చుపెట్టుకోవడం పేద రైతులకు ఇబ్బందికరంగా మారింది.గత ప్రభుత్వం చేసిన తప్పులకు తాము బలవుతున్నామని ఎన్నోసార్లు ఆందోళనకు దిగారు.ఇప్పుడు ఈ సమస్యకు చెక్ పెట్టేలా కొత్త ఆర్ ఓఆర్ ముసాయిదాలో ప్రభుత్వం అప్పిలేట్స్ పెట్టింది.తహసీల్దార్లు, ఆర్డీవోలు చేసే రిజిస్ట్రేషన్లు,మ్యుటేషన్లకు సంబంధించి వివాదాలు వస్తే అప్పీల్, రివిజన్‌కు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. తహసీల్దార్లు, ఆర్డీవోలు తీసుకునే నిర్ణయాలపై అప్పీల్‌ను కలెక్టర్లు లేదా అడిషనల్ కలెక్టర్లకు చేసుకోవచ్చు. ఆ తర్వాత సెకండ్ అప్పీల్‌కు కూడా వెళ్లే వెసులుబాటు కల్పించారు. అయితే, సెకండ్ అప్పీల్ మాత్రం సీసీఎల్ఏకు చేసుకోవాల్సి ఉంటుంది.అవసరం అనుకుంటే అప్పిలేట్స్ ను కలెక్టర్ వరకే పరిమితం చేసే రెండో ప్రతిపాదన కూడా ప్రభుత్వం పెట్టుకున్నది. ఈ అప్పీల్ నిబంధనలు పాత చట్టంలో లేవు. ఇక, రివిజన్ రాష్ట్ర ప్రభుత్వం లేదా సీసీఎల్ఏ మాత్రమే చేయాలని బిల్లులో పొందుపరిచారు.గతంలో జేసీకి ఉన్న రివిజన్ అధికారాలను ఇప్పుడు సీసీఎల్ఏకి ఇచ్చారు. ఏదైనా రికార్డులో తప్పు జరిగిందని భావిస్తే సుమోటోగా తీసుకుని కూడా పరిష్కరించవచ్చు.అయితే, అడిషనల్ కలెక్టర్ స్థాయి నుంచి ప్రభుత్వం వరకు అప్పీల్ లేదా రివిజన్లలో ఏ నిర్ణయం తీసుకున్నా లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వడాన్ని తప్పనిసరి చేశారు.2020 చట్టంలో ఈ అంశం లేదని, కొత్త చట్టం అమల్లోకి వస్తే భూమి హక్కుల రికార్డుల వివాదాలన్నీ అప్పీలు, రివిజన్లతోనే పరిష్కారమవుతాయని రెవెన్యూ వర్గాలంటున్నాయి. అయితే యాజమాన్య హక్కుల వివాదాలు,భాగపంపకాల విషయంలో వివాదాలున్నప్పుడు మాత్రమే కోర్టులకు వెళ్లే వెసులుబాటు ఇచ్చారు.**బిల్లులోని కొన్ని ముఖ్యాంశాలు:** భూమి హక్కుల బదలాయింపు కోసం 18 రకాల పద్ధతులను గుర్తించి,ఈ 18 పద్ధతుల్లో ఏ రకంగా హక్కుల బదలాయింపు జరిగినా రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్)లో నమోదు చేయాలి.రిజిస్టర్ దస్తావేజులు, వారసత్వం,భాగపంపకాల ద్వారా హక్కుల బదలాయింపునకు పాత చట్టంలోని నిబంధనను కొనసాగించారు.ఈ పద్ధతుల్లో తహసీల్దారే రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేస్తారు.అయితే మ్యుటేషన్ చేసే సమయంలో విచారణ చేసే వెసులుబాటు చట్టంలో కల్పించారు.ఈ విచారణలో తప్పు జరిగిందని తేలితే మ్యుటేషన్ నిలుపుదల చేసే నిబంధన పెట్టారు. ఇది ప్రస్తుతం ఉన్న చట్టంలో లేదు.ఒకవేళ తప్పు జరిగినట్టు నిర్ధారణ జరిగితే కారణాలు వివరిస్తూ మ్యుటేషన్‌ను ఆపేయవచ్చని కొత్త చట్టం చెబుతోంది. రిజిస్టర్డ్ దస్తావేజులు, భాగపంపకాలు, వారసత్వ హక్కుల మ్యుటేషన్‌ను విచారించే అధికారం తహసీల్దార్లకు, మిగిలిన సందర్భాల్లో రిజిస్ట్రేషన్ చేయాల్సి వచ్చినప్పుడు మ్యుటేషన్ చేసే అధికారం ఆర్డీవోకు ఇచ్చారు.రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేసేటప్పుడు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు.రిజిస్ట్రేషన్‌కు వెళ్లే వారు ఈ మ్యాప్‌ను తీసుకెళ్లాల్సి ఉంటుంది.భవిష్యత్తు వివాదాలకు చెక్ పెట్టే విధంగా గతంలో లేని ఈ కొత్త నిబంధన పెట్టారు. అయితే, ప్రభుత్వం నిర్దేశించిన తేదీ తర్వాత (ఇందుకు అవసరమైన వ్యవస్థను తయారు చేసుకున్న తర్వాత) మాత్రమే ఈ మ్యాప్ తప్పనిసరి అవుతుందని బిల్లులో పొందుపరిచారు.గతంలో ప్రభుత్వం తీసుకున్న సాదాబైనామా దరఖాస్తులను కొత్త చట్టం కింద చేసుకున్న దరఖాస్తులుగానే పరిగణించాలి.తద్వారా సాదాబైనామాల కోసం ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న 9.4లక్షల దరఖాస్తులు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం ఉండదు.ఈ పరిష్కార సమయంలో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు కూడా కట్టాల్సిన అవసరం లేదు. అయితే, కొత్తగా మళ్లీ సాదాబైనామాల దరఖాస్తులను తీసుకుని పరిష్కరించే అధికారం ఈ బిల్లులో పొందుపరిచారు.అది కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటనే ఇవ్వనున్నారు.సాదాబైనామాలను పరిష్కరించే అధికారం గతంలో కలెక్టర్లకు ఉండగా, ఈ చట్టం ద్వారా ఆర్డీవోలకు సాదాబైనామాల పరిష్కారం అధికారాలిచ్చారు.

# తొర్రూర్ మండలంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లను మొత్తం వేరే మండలాలకు బదిలీ చేయాలి

- తొర్రూర్ మండల సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న తొర్రూర్ అధికారులు: జాటోత్ సురేష్ నాయక్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 18:** తొర్రూర్ మండల లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లను మొత్తం వేరే మండలాలకు బదిలీ చెయ్యాలని జాటోత్ సురేష్ నాయక్ అన్నారు.బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాటోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న తొర్రూర్ అధికారులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి కల్పించేలా యూపీఏ ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తే దాన్ని అమలు చేసే మండల స్థాయి అధికారులు మాత్రం పైసా ముడితే కానీ పనిచేయని పరిస్థితిలో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి హామీ పథకాల ద్వారా అనేక విధాలుగా లబ్ధి పొందే అవకాశం ఉన్న పథకాలపై ఈజీఎస్ అధికారులు ఎలాంటి అవగాహన కల్పించారు. పైగా తమకు సిరికల్చరు కోళ్ల ఫామ్ వంటి పథకాలపై దరఖాస్తు చేసుకుంటే వాటిని పట్టించుకోవడం లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నకారు రైతులకు కూరగాయల సాగు పశువుల పాకలు కోళ్ల షెడ్లు తదితర పనుల కోసం ఆదేశాలు ఇవ్వగా మండల స్థాయి అధికారులు మాత్రం వాటిని ఎస్టిమేట్ వేయాలంటే ముందుగా సదరులబ్ధిదారుడు ఆ క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ ను కలవాల్సిందే లేదంటే ఆ ఫైల్ పక్కనే పెడతారు దీనికి ప్రత్యక్ష సాక్షంగా ఇటీవల మండలంలోని 29 గ్రామపంచాయతీలలో హార్టికల్చర్ సెరికల్చర్ పశువుల పాకల కోసం దరఖాస్తులు గ్రామపంచాయతీ తీర్మానాల ద్వారా తీసుకుని సంబంధిత శాఖల అధికారులతో లేఖలు పొంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటిని అంచనా వేసి మంజూరు కోసం పంపే అధికారులు మాత్రం పైసా ముడితే కానీ పనిచేయని పరిస్థితిలో ఉండడం లేదంటే సాయంత్రం సదరు లబ్ధిదారుడు కలవాల్సిందే ఇలా మండలంలోని 29 గ్రామాల గ్రామ ప్రజలు నానా అవస్థలకు గురవుతూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షణ చేసినా కూడా పనులు జరగడం లేదు ఇటీవల మండలంలోని కొంతమంది నిరుపేద లబ్ధిదారులు పత్రిక రంగాలలో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కూరగాయల సాగు కోళ్ల పెంపకం షెడ్లు పశువుల పాకలు కోసం దరఖాస్తు చేసుకున్న కూడా వారిని



సైతం ఆఫీసుల చుట్టూ ప్రదక్షణలు చేపిస్తున్నారు అంటే సామాన్య నిరుపేద ప్రజల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాల్సింది వస్తుంది ఈరోజు తోరూర్ మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ కి సంబంధించిన జాటోత్ సురేష్ అనే నేను గత నెల రోజులుగా పశువుల పాక మంజూరి కోసం గ్రామపంచాయతీ తీర్మానం ఇచ్చినప్పటికీ నేటి వరకు కూడా కనీసం అంచనా వేయకుండా దాటవేద సమాధానాలు చెప్పి ఆఫీసులలో అందుబాటులో లేకపోవడం ఎంతవరకు సమంజసం. గ్రామాలలో సామాన్య ప్రజలు వీరి వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని కొన్ని గ్రామపంచాయతీలు మాకొద్దీ టెక్నికల్ అసిస్టెంట్ అని గ్రామపంచాయతీ పరంగా తీర్మానాలు కూడా చేసి పంపించిన తొర్రూరు మండలం వదిలి వెళ్ళకుండా ఉండడం ఎంతవరకు సమంజసం జిల్లా మండల అధికారులు ఎన్నిసార్లు ప్రశ్నించిన వారి నీచమైన బుద్ధిని మార్చుకోకపోవడం అలాగే గత ప్రభుత్వంలో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు అందరు కూడా మాకొద్దు రా బాబు అని ఎన్నిసార్లు అన్న అన్ని వదిలేసుకుని తొరూర్లో తిష్ట వేసి ఉపాధి హామీని నెరవేర్యం చేస్తున్న ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు

## "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

- తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,డిసెంబర్ 18:**

అమెరికాలో గౌతమ్ ఆధాని పై ఆర్థిక అవకతవకలు,నేరారోపణలు, అవినీతి, మోసం,మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, మణిపూర్ లో జరిగిన అల్లర్లు, విధ్వంశాలపై మోడీ సర్కార్ స్పందించకపోవడంతో మోడీ వైఖరిని ఖండిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో రాజ్ భవన్' కార్యక్రమం విజయవంతమైంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన నిరసన ర్యాలీ నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు సాగింది.ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన పీర్జాదిగూడ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఛలో రాజ్ భవన్ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 18:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపులో భాగంగా బుధవారం జరిగిన చలో రాజ్ భవన్ ర్యాలీలో రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే మంత్రులు, నాయకులతో పాటు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ పాల్గొని నిరసన తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ప్రతిష్టత దెబ్బతినేలా అదాని ఆర్థిక అవకతవకలు, మణిపూర్ లో వరుసగా జరిగిన అల్లర్లు విద్వంసాలపై మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు అక్కడికి వెళ్లకపోవడం పై ఏఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొని మోడీ అదానీ దోస్తీలపై కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిలదీసారు.

## చలో రాజ్ భవన్ కార్యక్రమం విజయవంతం

- పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, బోడుప్పల్,డిసెంబర్ 18:** దేశ ప్రతిష్టను దెబ్బతిసేలా గౌతమ్ అధాని ఆర్థిక అవకతవకలు మరియు మణిపూర్ లో అల్లర్లపై ప్రధాని మోదీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం ఏఐసిసి ఆదేశాలమేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,ఆద్వర్యంలో మేయర్ తోటకుర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డితో కలిసి పాల్గొన్న కార్పొరేటర్లు భూక్య సుమన్, బింగి జంగయ్య యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళలకు ఆటల పోటీలు

**తొలి అక్షరం/రామగిరి:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక సి.ఇ.ఆర్ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు,విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళలకు, పిల్లలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపిఎం గుర్రం శ్రీహరి, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, రవి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

